# Institute for Research on Andhra Pradesh (IRAP)

https://irap.org.in/

నిర్వహిస్తున్న వెబినారుకు ఆహ్వానం

**పోలవరం ప్రాజెక్టు భూసేకరణలో పారదర్శకత ఎంత?**

**ప్రత్యామ్నాయ జీవనోపాధి, నిర్వాసిత గిరిజనుల రాజకీయ హక్కులు**

**జువ్వాల బాబ్జీ**

**న్యాయవాది, పశ్చిమ గోదావరి జిల్లా**

జువ్వాల బాబ్జీ గారు న్యాయవాది వృద్ధితో పాటు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గా పని చేస్తున్నారు. గత 25సంవత్సరాలు గా, దళితులు ఆదివాసీలు సమస్య లపై పనిచేస్తున్నారు. 2005 సంవత్సరం నుండి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల హక్కుల కోసం పోరాడుతున్నారు. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు కోసం అవసరమైన భూసేకరణ లో అవినీతి పై, గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు సంబంధించిన పలు అంశాలపై పోరాడుతూ ఉన్నారు.

**సంక్షిప్తంగ:**

పోలవరం ప్రాజెక్టు దేశంలో అతి పెద్ద నీటిపారుదల బహుళార్థ సాధక ప్రాజెక్టు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు కేంద్ర బిందువు కూడా. అభివృధి కోసం కొంత మంది త్యాగం చేయాలంటూనే ఆ త్యాగ దనులకు భూసేకరణ చట్టం ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాల గురించి మాట్లాడటం లేదు. ఇది జాతీయ స్థాయి ప్రాజెక్ట్ కనుక నష్ట పరిహారం నాలుగు రెట్లు ఇవ్వాలని చట్టం చెపుతుంది. కానీ, అది ఇవ్వడము లేదు. చట్ట ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ, సామాజిక ప్రభావ అంచనాలు, పర్యావరణ అనుమతులు తీసుకున్న తరువాతనే భూ సేకరణ జరపాలి. ఇవేవి లేకుండా పోలవరం ప్రాజెక్ట్ కాలువ పనులు ప్రారంభించడం "పిసా" చట్ట విరుద్ధం కూడా. ముంపుకు గురయ్యే గ్రామాల పై స్పష్టత లేదు. తరతరాలు గా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కులు ఇవ్వలేదు. ఇది సుప్రీం కోర్టు తీర్పు ఉల్లంఘన అవుతుంది.

Chair: Dr సి హెచ్ సతీష్, సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ సోషల్ సైన్సెస్, కలకత్తా

Date: 28 మే (శనివారం) 2022. Time: 5p.m-6:30 p.m.

Weblink: https://meet.google.com/qee-ravt-ksa?hs=224